సర్వేకు సహకరించాలి: కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం: గెలిచిన క్రీడాకారులతో కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, డిసెంబర్2: కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు ఉద్యమాన్ని వియవంతం చేయాలని ఇంటింటికి వస్తున్న సర్వే బృంద నికి సహకరించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈ నెల 2నుంచి 15 వరకు నిర్వ హించు కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమ కార్యక్రమాన్ని సోమవారం అం కోలి పీహెచ్‌సీలో ప్రారంభిచారు. ముందు గా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రా రంభించి, మాట్లాడారు. అంకోలి పీహెచ్‌లో రెండ విడుత కార్యక్రమం నిర్వహించను న్నట్లు తెలిపారు. వైద్యాధికారులు ఆశ వర్క ర్లు ఇంటింటి సర్వేచేసి వ్యాధిగ్రస్తులను గు ర్తించి చికిత్స ఇవ్వాలన్నారు. ఇక్కడ డీఎం హెచ్‌వో రాథోడ్ నరేందర్, ప్రోగ్రాం ఆఫీసర్ గజానన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, డీఎంవో శ్రీధర్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సర్పరాజ్, తదితరులు ఉన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

ఇటీవల హుజూరాబాద్‌లో జరిగిన ఎస్ జీఎఫ్ అండర్-14 బాలుర రాష్ట్రస్థాయి పోటీల్లో ఆదిలాబాద్ హాకీ జట్టు చాంపియ న్‌గా నిలిచింది. కప్ గెలుచుకొని సోమవా రం జిల్లాకు వచ్చిన జట్టును కలెక్టర్ అభినం దించి శాలువాతో సత్కరించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఈవో ప్రణీత, ఒలింపిక్ అసోసియేషన్ బాలూరి గోవర్దన్‌రెడ్డి, కోచ్ లు జాదవ్ రవీందర్, శేఖర్, శ్రీను, అతూ ల్, గోవింద్, మహ్మద్, ఏజాజ్ ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దు

నిర్మల్ చైన్‌గేట్: ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, డిసెంబర్2: ప్రజా సమ స్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభి నవ్ అధికారులను ఆదేశించారు. సోమవా రం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి లో ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులను స్వీ కరించారు. దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు. శాఖ ల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదే శించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్ ఉన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్2: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్డీవో కార్యాలయం నుంచి జడ్పీ కార్యాల యం వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సహాయార్థమై జిల్లాలో నాలుగు ఎయిడ్స్ నిర్ధారణ, కౌన్సి లింగ్ కేంద్రాలున్నాయన్నారు. బాధితులకు సత్వర చికిత్స అందించాలన్నారు. ఇక్కడ ఆర్డీవో రత్నకళ్యాణి, డీఎంహెచ్‌వో డా రాజేందర్, తహసీల్దార్లు రాజు, సంతోష్ ఉన్నారు. అనంతరం విశిష్ట సేవలందించిన వైద్య సిబ్బందికి జడ్పీ కార్యాలయంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. ఇక్కడ పీవో రవీందర్‌రెడ్డి, ఐసీటీసీ కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

దస్తురాబాద్, డిసెంబర్2: ఎర్రగుంట, రేవోజిపేట, మున్యాల, మున్యాలతండా గ్రామాల్లో ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ అధికారి నర్సింహారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం అధికారులు, పోలీసులు సంయుక్త మెరుపు దాడులు నిర్వహించారు. నాలుగు కేసులు నమోదు చేసి, ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ అభిషేక్ తెలిపారు. 12లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, 750లీటర్ల బెల్లం పాసకాన్ని ధ్వంసం చేసినట్లు తెలి పారు. దాడుల్లో ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ గంగారెడ్డి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

20స్టోపర్స్ అందజేత

ఇచ్చోడ, డిసెంబర్ 2: మైక్రోఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ లైసోనింగ్ ఆఫీసర్ రమేశ్ బాబు సోమవారం ట్రాఫిక్‌ను క్రమబద్ధీక రించే 20స్టోపర్స్ ఉట్నూర్ డీఎస్పీ నాగేంద ర్‌కు అందజేశారు. ఇక్కడ ఇచ్చోడ సీఐ భీమేశ్, ఎస్‌ఐ తిరుపతి, ఏరియా మేనేజర్, బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది ఉన్నారు.

హామీలకే కాంగ్రెస్ పరిమితం

ఇంద్రవెల్లి, డిసెంబర్2: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేయ కుండా.. కేవలం హామీలకే పరిమిత మైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు రితేష్ రాథోడ్ ఆరోపించారు. సోమ వారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి అసమర్థ పాలనను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన కరపత్రాలను విడుదల చేసి, మాట్లాడారు. రైతుభరోసా, రైతు రుణమాఫీ చేయకుండానే ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. పాల న చేతకాకపోతే ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశా రు. ఇక్కడ మండలాధ్యక్షులు ఆరేల్లి రాజలింగు, మాజీ జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దీలిప్‌మోరే, మహిళా మోర్చ మండ లాధ్యక్షులు రాథోడ్ రాధిక, నాయ కులు, తదితరులు ఉన్నారు.

మళ్లీ పులి కదలిక

- పత్తి ఏరే కూలీలకు కనిపించడంతో ఉరుకులు పరుగులు
- భయాందోళ నలో స్థానిక ప్రజలు

బజార్‌హత్నూర్: చిరుతపులి కనిపించిందని పంట పొలాల్లో నుంచి ఇంటికెళ్తున్న కూలీలు, రైతులు

బజార్‌హత్నూర్: భయాందోళన చెందవద్దని ప్రజలకు సూచిస్తున్న ఎస్‌ఐ

నార్నూర్, డిసెంబర్2: మండలంలో మళ్లీ పులి కదలికలు ప్రారంభమయ్యాయి. సోమవారం మండ లంలోని గంగపూర్-తాడిహత్నూర్ శివారులోని వ్యవ సాయ పొలంలో ఓ కూలీ మందు స్ప్రే చేస్తున్న సమ యంలో పులి కనిపించినట్లు తెలిపారు. పులి సంచా రిస్తునట్లు సమాచారంతో తాడిహత్నూర్, గంగాపూర్, మాన్కాపూర్, నాగల్‌కొండ, బలాన్ పూర్‌తోపాటు చుట్టు పక్కల గ్రామంలోని వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులు, పత్తి ఏర్తేందుకు వెళ్లిన కూలీలు పొలాల నుంచి ఇంటికి వచ్చారు. అటవీశాఖ అధికారులకు సమాచారాన్ని అందించడంతో మాన్కాపూర్, గంగ పూర్‌తోపాటు చుట్టుపక్కల గ్రామ సమీపంలోని శివా రులో పులి ఆనవాళ్లను గుర్తించేందుకు గాలించారని సమాచారం. పెద్దపులి కనిపించడంతో ఆయా గ్రామా ల గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. సుమారు 15రోజుల తర్వాత పులి కదలికను గమనిం చిన ప్రజలు వ్యవసాయ పొలాలకు వెళ్లాలంటేనే జం కుతున్నారు. ప్రజలు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, పులి ఆనవాళ్ల కోసం వెతుకుతు న్నామని.. జాడ తెలిస్తే సమాచారం ఇవ్వాలని ప్రజ లను అటవీశాఖ అధికారులు కోరుతున్నారు.

బజార్‌హత్నూర్ మండలంలో ..

బజార్‌హత్నూర్, డిసెంబర్ 2: బజార్‌హత్నూర్ మండలంలో చిరుత సంచారం ప్రజల్లో వణుకు పుట్టి స్తోంది. రెండు రోజుల క్రితమే మండలంలోని ఉప్ ర్‌పల్లి, గోకొండ గ్రామాల్లో సంచరించిన చిరుత సోమ వారం కోల్హారి గ్రామానికి కూతవేటు దూరంలోని పంటపొలాల్లో పత్తి ఏరుతున్న మహారాష్ట్రకు చెందిన కూలీలకు కనిపించడంతో వారు ఉరుకులు పరుగులు తీశారు. దీంతో చుట్టు పక్కల ఉన్న మిగతా రైతులు, కూలీలందరూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని పరుగున రోడ్డుపై వచ్చి చేరారు. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎస్‌ఐ అప్పారావు, ఫారెస్ట్ బీట్ అధికారి కేశవ్ ఘటన స్థలానికి చేరుకోని కూలీలు, రైతులకు ధైర్యం చెప్పారు. పంటపొలాల్లో చిరుత పాద ముద్రల కోసం వెతకగా ఎలాంటి అనవాళ్లు కనిపించక పోవడంతో కూలీలకు కనిపించింది.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.

అది చిరుతపులే..

మహారాష్ట్ర కిన్వట్‌కు చెందిన మహిళాకూలీ కొల్హారి సమీపంలోని ఓ పొలంలో పత్తి ఎరుతుండగా మంచి నీళ్లు తాగడానికి వెళ్తుండగా ఒక్కసారిగా చిరుత పులిని చూసి భయందోళనతో కేకలు వేసింది. పరుగు పెట్టే క్రమంలో చిరుత పులి పక్క చేన్ల నుంచి పరుగుతీసి పారిపోయిందని ఆమె తెలిపారు. చిరుతను చూసిన కూలీ పరుగులు పెట్టేక్రమంలో కళ్లు తిరిగి పడిపోవ డంతో తోటి కూలీలు ఆమేకు ప్రథమ చికిత్స అందిం చారు. మేము చూసింది చిరుతపులినే అని ఆ కూలీలు స్పష్టం చేశారు.

సమావేశం బహిష్కరణ

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 2: జిల్లా వైజ్ఞా నిక ప్రదర్శన విజయవంతం చేయడానికి, దాతల సహకారం కోరడానికి పలు ఉపా ధ్యాయ సంఘాల నాయకులతో సోమవా రం మధ్యాహ్నం రెండుగంటలకు డీఈవో రామారావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డీఈవో రాకపోవడంతో సంఘాల నాయకులు ఆయన నిర్లక్ష్య వైఖరి ని నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించారు. ఇక్కడ పీఆర్టీయూ జిల్లా నాయకులు బల్సా గజ్జరాం, టీఎస్‌పీటీఏ జిల్లా అధ్యక్షుడు షబ్బీ ర్‌అలీ, డా సాజిద్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దాసరి శంకర్, పెంట అశోక్, ఎస్టీ యూ నాయకులు వెంకటేశ్వర్‌రావు, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేశ్‌నాయక్ జిల్లా టీయూటీఎఫ్ అధ్య క్షుడు వహీద్‌ఖాన్, జిల్లా టీపీటీఎఫ్ అధ్యక్ష డు విజయ్‌కుమార్, పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు గంగాధర్, తెలంగాణ పీఆర్టీయూ అధ్యక్షుడు యాటగారి సాయన్న, ఎస్జీటీ యూనియన్ అధ్యక్షుడు గంగాదాస్, టీఆర్టీ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూమన్న, టీటీ యూ నేత చంద్రశేఖర్‌రావు ఉన్నారు.

అడ్మిషన్ల గడువు పెంపు

కుంటాల, డిసెంబర్ 2: ఓపెన్ టెన్త్, ఇం టర్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులకు ప్రభుత్వం గడువు తేదీని ఈ నెల 10వ తేదీ వరకు పెంచినట్లు ఎంఈవో ముత్యం సోమ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుం టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధ్రువపత్రాలతో వచ్చి అడ్మిషన్ పొందాల న్నారు. మరిన్ని వివరాల కోసం నంబర్‌లో (8555838196) సంప్రదించాలన్నారు.

పోలీసుల తనిఖీలు

ఎదులాపురం, డిసెంబర్ 2: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్, స్టేడియం సమీపంలోని పాన్‌షాప్‌ల్లో నార్కోటిక్ స్నై పర్ డాగ్ (జాగిలం)తో వన్ టౌన్ పోలీసు లు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భం గా సీఐ బీ సునీల్ కుమార్ మాట్లాడుతూ అక్రమంగా ఎవరైనా గంజాయి, మాదక ద్ర వ్యాలు అమ్ముతున్న నార్కోటిక్ డాగ్‌తో తని ఖీలు వాటిని గుర్తిస్తున్నామన్నారు. ఇక్కడ సిబ్బంది రమేశ్, తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ధర్నా చేస్తున్న ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్2: వైఎస్సార్ కాలనీలోని రాంజిగోండ్ ఏరియాలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాల నీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లు నిర్మిం చాలని మురుగుకాలువల నిర్మాణం చేపట్టాలని, మరు గుదొడ్లు, రెండుపడకగదుల నిర్మాణం చేపట్టాలని కోరా రు. ఆదివాసీ గిరిజనలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామన్నా రు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంబు, నాయకులు పంద్రం ఆనందరావు, పం ద్రం సుజాత, సోయం సూర్యభాన్, ఉయిక భీమ్‌రావు, తిరుపతి తదితరులు ఉన్నారు. ఈ ధర్నాకు మద్దతుగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పోశెట్టి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గంగమణి, ఆశా యూనియన్ నాయకులు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఎదులాపురం, డిసెంబర్2: ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పర్వతి సత్య నారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆదిలాబాద్ ప్రింట్‌మీడియా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 317 జీవోతో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కుంటున్న ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం కాబినెట్ సబ్ కమిటీని నియ మించిందన్నారు. ప్రభుత్వ తాజా ఉత్తర్వులపై నెల కొన్న సందేహాలను నివృత్తి చేయడానికి మార్గదర్శకాలు విడుదల చేయాలన్నారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్య దర్శి నవీన్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్‌కు మార్, సంఘం నేతలు సాయికృష్ణ, కిశోర్ ఉన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు పంపిణీ

ఇచ్చోడ (సిరికొండ), డిసెంబర్ 2: సిరికొండలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 20 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. సోమవారం లబ్ధిదా రులకు ఆర్ఐ విలాస్ ఇండ్ల పట్టాలు అందజేశారు. ఇక్కడ సర్వేయర్ గణేశ్, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థుల ఫీల్డ్ విజిట్

కుంటాల, డిసెంబర్ 2: కుంటాల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఫిర్యాదుల విభాగం, ఎఫ్‌ఐఆర్, చట్టాల గురించి విద్యార్థులకు ఎస్‌ఐ భాస్క రాచారి వివరించారు. ఇక్కడ పాఠశాల ప్రిన్సిపల్ కాసు నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు రాజు, నరేశ్ ఉన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ అభినందన

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 2: కడెం మండలం అల్లం పల్లిలోని జీయర్ గురుకులం విద్యార్థులు గత నెల గుజ రాత్‌లో జరిగిన అండర్-14 జాతీయస్థాయి అర్చరీ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు పీ జగన్, ఎం హరిఓం, బీ శశివర్ధన్ ఉత్తమ ప్రదర్శన కనబరిచి వెండి పతకాలు సాధించడంతో కలె క్టర్ అభిలాష అభినవ్ సోమవారం వారిని కలెక్టర్ చాంబ ర్‌లో అభినందించారు. ఇక్కడ క్రీడల అధికారి భూక్యా రమేశ్, అధికారులు, తదితరులు ఉన్నారు.

గాలి కాలుష్య నివారణ దినోత్సవం

భీంపూర్, డిసెంబర్2: పిప్పల్‌కోటిలో సోమవారం జాతీయ వాయు కాలుష్య నివారణ దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ, వెల్‌నెస్ సెంటర్ సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు ర్యాలీగా వెళ్లి అవగా హన కల్పించారు. ఇక్కడ మాజీ ప్రజాప్రతినిధులు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

ఎన్‌కౌంటర్లు ఆపాలి

ఎదులాపురం, డిసెంబర్2: కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎన్‌కౌంటర్లు ఆపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడె మోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బీ వెంకటనారా యణ సోమవారం ఒక ప్రటనలో పేర్కొన్నారు. ములు గు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక సమీ పంలో ఏడుగురు మావోయిస్టులపై బూటకపు ఎన్‌కౌం టర్‌లో హత్యాకాండ కొనసాగించినట్లు అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఎన్‌కౌంటర్ పై న్యాయవి చరణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ మేళా

ఎదులాపురం, డిసెంబర్ 2: బ్రహ్మణవాడలోని ప్రభుత్వ ప్రాథ మికోన్నత పాఠశాలలో సోమవారం ఫుడ్‌మేళా నిర్వహించారు. విద్యార్థులు వంటకాల ప్రదర్శనతోపాటు అమ్మకాలు చేపట్టారు. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు వాటిని కొనుగోళు చేసి రుచులు చూశారు. విద్యార్థి దశ నుంచే ఏ వంటకంలో ఏ రకం పౌష్టికాహారం, శరీరానికి అవి చేసే మేలును వివరించేందుకు గానూ ఫుడ్ మేళా నిర్వ హించామని టీచర్ లచ్చిరాం తెలిపారు. ఇక్కడ నేత పండ్ల శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బోథ్, డిసెంబర్ 2: బోథ్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాల యంలో పీజీ సీఆర్టీ గణితం బోధించడానికి అర్హులైన అభ్యర్థుల నుం చి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేకాధికారి రాథోడ్ వలిత సోమ వారం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. ఎంఎస్సీ(మాథ్స్), బీఎడ్ అర్హత కలిగిన మహిళా అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తాత్కా లిక పద్ధతిలో మాత్రమే నియామకం చేస్తున్నామని, ఆసక్తి గల వారు ఈ నెల 4లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇచ్చోడ, డిసెంబర్ 2: సిరికొండ మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పీజీసీఆర్టీ ఇంగ్లిష్, పీజీ సీఆర్టీ బొట్ని, పీజీ సీఆర్టీ కెమిస్ట్రీ అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రత్యేకాధికారి సంధ్యారాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. తాత్కాలిక పద్ధతిలో మాత్రమే నియమించనున్నట్లు తెలి పారు. ఈ నెల 4లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇచ్చోడ కేజీబీవీలో..

ఇచ్చోడ కేజీబీవీ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థినులకు తర గతులు తాత్కాలికంగా బోధించడానికి ఎంఎస్‌సీ నర్సింగ్ లేదా బీఎస్సీ నర్సింగ్ చేసి ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవా లని ప్రత్యేకాధికారి జీ మల్లిక సోమవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ నెల 4లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

5న జాబ్ మేళా

ఎదులాపురం, డిసెంబర్ 2: జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించడానికి ఈనెల 5న సాత్నాల క్యార్టర్స్ సమీపంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో వివిధ ప్రైవేట్ కంపెనీలోని ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కే మిల్కా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఆదర్శ ఆటో వర్ల్డ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిసెప్షనిస్ట్ మేనేజర్ (4), సీనియర్ రిసెప్షనిస్ట్ మేనేజర్(1) పోస్టులు ఉన్నాయన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన వారికి రూ.11వేల వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. 20-30 ఏండ్ల లోపు పురుష అభ్యర్థులు మాత్రమే దర ఖాస్తులు తీసుకోవాలన్నారు. వివరాల కోసం నంబర్లలో (8121009065, 9494305417) సంప్రదించాలన్నారు.

స్వదేశానికి రప్పించండి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 2: పొట్టకూటి కోసం గల్ఫ్ వెళ్లిన వ్యక్తిని స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రవాస మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర నాయకుడు స్వదేశ్ పరికిపండ్ల, బాధిత కుటుంబ సభ్యులు కోరారు. సోమవారం నిర్మల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఖానా పూర్ మండలం గోడలపంపు గ్రామానికి చెందిన రాజేశ్వర్ ఆరేండ్ల క్రితం ఉపాధి కోసం సౌదీఅరేబియా వెళ్లగా, మూడేండ్ల నుంచి అతడి ఆచూకీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితుడిని స్వదేశానికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడ రాజేశ్వర్ భార్య లక్ష్మి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

అరెస్టులతో ఉద్యమం ఆగదు

బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రాజేశ్‌ను అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న పోలీసులు

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 2: గురుకులాల సందర్శనకు వెళ్తున్న తమను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ పేర్కొన్నారు. సోమవారం ఆయనను ముం దస్తుగా అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురుకులాల్లో విద్యా ర్థులకు కల్పిస్తున్న వసతులు తెలుకునేందుకు వెళ్తుంటే తమను అరెస్ట్ చేయడం ఎందుకని ప్రశ్నించారు. అరెస్టుల వల్ల ఉద్యమాలు ఆగవ న్నారు. మమల్ని అరెస్ట్ చేయడం కంటే విద్యార్థుల వసతులు కల్పన పై దృష్టి సారించాలన్నారు. ఇక్కడ నేత క్రాంతి ఉన్నారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న చారులత, నాయకులు

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 2: ప్రభుత్వ, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని మాజీ జడ్పీటీసీ చారులత రాథోడ్ కోరారు. సోమవారం హస్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, రుచికరమైన భోజ నంతో మెరుగైన వసతులు కల్పించాలన్నారు. ఇక్కడ నేతలు అజయ్, రావుఫ్, జ్ఞాను, వసంత్, రామేశ్వర్, శంభు, రాజు ఉన్నారు.

ఎన్నికల వ్యవస్థపై అవగాహన

ఓటు హక్కు వినియోగించుకుంటున్న విద్యార్థినులు

కుంటాల, డిసెంబర్ 2: భారత ఎన్నికల వ్యవస్థ గురించి సోమ వారం కల్లూరులోని వాసవి స్కూల్‌లో ఓటింగ్ నమునా పద్ధతిన విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎలక్షన్ నోటిఫి కేషన్, నామినేషన్, ప్రచారం చేయడం, ఎన్నికల్లో ఓటు హక్కు విని యోగించుకోవడం గురించి వివరించారు. ఇక్కడ వాసవీ విద్యాసం స్థల డైరెక్టర్ బోయి సాయిలు, ప్రిన్సిపాళ్లు సంతోష్, శ్రీనివాస్, కర స్పాండెంట్లు జానకీరామ్, హరిప్రసాద్ ఉన్నారు.

సర్వేకు 'ఆశా'ల నిరాకరణ

తాంసి, డిసెంబర్ 2: ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం మం డలంలో కుష్టు వ్యాధి నిర్ధారణ ఇంటింటి సర్వేను చేపట్టడంలో అధి కారులు విఫలమయ్యారు. గతంలో చేసిన సర్వేల పారితోషకం నేటి వరకు అందలేదని, దీంతో సర్వే చేయడానికి ఆశ కార్యకర్తలు నిరాక రించినట్లు సూపర్‌వైజర్ రాథోడ్ తులసీరాం తెలిపారు.

ఆర్డీవో రత్నకళ్యాణికి సన్మానం

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 2: నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యా ణిని దిలావర్‌పూర్ గ్రామస్తులు సన్మానించారు. శాలు వాతో పుష్పగుచ్ఛం అందించి తమను క్షమించాలని కోరా రు. మీ వాహనాన్ని ముట్టడించినందునే ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు ప్రకటన వచ్చిందంటూ పాదాభివందనం చేశారు.

రంగు వేయాల్సిందే

వెంగ్వాపేట్‌లో కొనుగోలు కేంద్రంలో గన్నీ బ్యాగుపై రంగు వేస్తున్న రైతు

సోన్, డిసెంబర్ 2: రైతులు కొనుగోలు కేం ద్రానికి ధాన్యాన్ని తీసు కొస్తే హమాలీలు తూకం వేసి లారీల్లోకి తరలి స్తారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ వెంగ్వాపేట్ లోని కొనుగోలు కేంద్రం లో ఓ రైతు మాత్రం సన్నరకం గుర్తుగా రంగు గన్నీ బ్యాగుపై వేయడం 'నమస్తే తెలంగాణ' క్లిక్ మనిపించింది.

పులి అడుగులంటూ ఆందోళన

ఎదులాపురం, డిసెంబర్ 2: ఉమ్మడి జిల్లాలో కొన్ని రోజులుగా పెద్ద పులి సంచారం స్థానికుల్లో భయాందోళ నలు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికే కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో ఒకరు మృతి చెందగా, తాజాగా ఆదిలాబాద్ జిల్లా రూరల్ మండలంలోని యాపల్ గూడ గ్రామపంచాయతీ పరిధిలోని రాములుగూడ పత్తి చేను లలో సోమవారం పులి అడుగులు కనిపించాయంటూ స్థానిక మహిళ చెప్పడంతో ఈ విషయం చర్చనీయాంశం గా మారింది. ఫారెస్ట్ అధికారులు అక్కడికి చేరుకొని అడు గులను పరిశీలించగా, స్థానికులు భయాందోళన చెందుతు న్నారు. ఫారెస్ట్ అధికారులు ఇది పులి అడుగులు కావని స్పష్టం చేయగా, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

జాగ్రత్త వహించాలి

కుభీర్, డిసెంబర్ 2: గొర్రెలు, మేకలకు వచ్చే వ్యాధులు సోకకుండా పెంపకందారులు జాగ్రత్త వహించాలని ప్రాం తీయ పశు వైద్యశాల డాక్టర్ విశ్వజిత్ పేర్కొన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని జీవాల్లో వచ్చే వ్యాధులు-తీ సుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనం తరం 1,250 జీవాలకు పీపీఆర్ వ్యాక్సిన్ చేశారు.

అంబులెన్స్‌లు మంజూరు

భైంసా/ఇంద్రవెల్లి, డిసెంబర్2: తానూర్, బాసర, కుభీర్ మండల కేంద్రాలకు నూతన 108అంబులెన్స్ వ